యూనిట్ 4

# 14. పిల్లలమర్రి

## చిత్రం చూడండి - ఆలోచించండి - మాట్లాడండి



★ చిత్రంలో ఏమేమి ఉన్నాయి?

★ చెట్టు ఎలా ఉన్నది? అది ఏ చెట్టయి ఉండవచ్చు?

★ ఇలాంటి చెట్టు మీరు ఎప్పుడైనా చూశారా?

**పిల్లలకు సూచనలు :**

★ పాఠంలోని చిత్రాలను చూడండి. చిత్రాలను గురించి మాట్లాడండి.


★ పాఠాన్ని చదవండి. అర్థంకాని పదాలకింద గీత గీయండి.

★ గీత గీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులను గాని, ఉపాధ్యాయులను గాని అడిగి లేదా 'పదాలు - అర్థాలు' అనే పట్టికలో చూసి తెలుసుకోండి.



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచే ఉచిత పంపిణీ

3rd Telugu FL initial pages fina109 109 28-08-2012 13:33:04



పిల్లలందరూ బస్సు దగ్గరకు చేరారు. అక్కడ ఉన్న టీచర్లు పిల్లలందరినీ లెక్కపెట్టారు. "ఇంకా ఐదుగురు రావాలి. వాళ్ళేరి?" అంటూ ఉండగానే గోపి, మైత్రేయి, జాన్, ఇక్బాల్ పరుగున బస్సు దగ్గరికి వచ్చారు. "ప్రసాద్ రాలేదా?" అని అడిగారు ఒక టీచరు. "అతనికోసం వెళ్ళాం టీచర్! వాళ్ళ అమ్మా నాన్నా అతన్ని పంపడానికి ఒప్పుకోలేదు."

"సరే! ఇంకా సమయముంది. నేను వాళ్ళ ఇంటికి వెళ్ళి తీసుకువస్తాను. ప్రసాద్ పోలియోవల్ల సరిగా నడవలేడు కదా! కాబట్టి వాళ్ళ తల్లిదండ్రులు విహారయాత్రకు పంపడానికి ఒప్పుకొని ఉండరు," అంటూ రవి పరుగెత్తుకెళ్ళాడు. ప్రసాద్ తల్లిదండ్రులతో మాట్లాడి అతన్ని తీసుకువచ్చాడు.

"త్వరగా బస్సు ఎక్కండి" అని టీచర్లు చెప్పగానే పిల్లలంతా ఒకరినొకరు పలకరించుకొంటూ బస్సు ఎక్కారు. అందరూ కిటికీపక్కకు కూర్చోడానికి ప్రయత్నించారు. టీచర్లు పిల్లలందరినీ కూర్చోబెట్టారు. బస్సు బయలుదేరింది.

బస్సు బయలుదేరిన కాసేపటికి బస్సుకు అడ్డంగా రోడ్డుమీద గొర్రెలు వెళ్తున్నాయి. డ్రైవర్ హారన్ మోగించాడు. "పోయ్, పోయ్" మని హారన్ మోగుతుంటే బస్సులో ఉన్న పిల్లలు కూడా "పోయ్ ... పోయ్" అని అనడం మొదలెట్టారు. అంతలోనే ఒక గడుగ్గాయి "భౌ భౌ" అనగానే మిగతా పిల్లలు "మ్యావ్ మ్యావ్" అంటూ గోల గోల చేశారు. వాళ్ళకి భలే సరదాగా ఉందీ ప్రయాణం. బస్సు మెల్లగా వెళుతోంది. పిల్లలంతా కిటికీలోంచి

© SCERT not to be republished



3rd Telugu FL initial pages fina110 110 28-08-2012 13:33:04

బయటకు చూస్తున్నారు. వెనకకు పోతున్న చెట్లు, కొండలు, చిన్న చిన్న ఇళ్ళు చాలా ఆసక్తిగా గమనిస్తున్నారు. గోపీ, జాన్ వాళ్ళు తెచ్చిన చాక్‌లెట్లను పిల్లలకూ టీచర్లకూ ఇచ్చారు. అందరూ వాళ్ళు తెచ్చుకున్న అప్పచ్చులు తింటూ కబుర్లు చెప్పుకోడం మొదలుపెట్టారు.

ఇంతలో బస్సు హఠాత్తుగా ఒక్క కుదుపుతో ఆగింది. బస్సుకు అడ్డంగా ఒక కుక్క రావడంతో డ్రైవర్ బ్రేక్ వేశాడు. పిల్లలందరూ ఒక్కసారి ముందుకు తూలి మళ్ళీ సరిగ్గా సర్దుకుని కూర్చున్నారు.

మళ్ళీ బస్సు వేగం పెరిగింది. మహబూబ్‌నగర్ చేరింది. మహబూబ్‌నగర్‌నుంచి పిల్లల మర్రి నాలుగు కిలో మీటర్లు. "దగ్గరకు వచ్చేశాం!" అని పిల్లలు కేరింతలు కొట్టారు. ఇంతలో సుశీలా టీచర్, "పిల్లలూ! అటు చూడండి," అంది. పిల్లలంతా చూశారు. "అదుగో పచ్చని గొడుగులా కనపడుతూందే, అదే పిల్లలమర్రి," అన్నారు. పిల్లలు ఆశ్చర్యంగా చూశారు. బస్సు ఆగింది. "మీరు తెచ్చుకున్న సామాన్లతో జాగ్రత్తగా వరసగా దిగండి" అని రుకియా టీచర్ చెప్పారు. "అక్కడ చాలామంది పిల్లలు ఉన్నారు," అన్నాడు విజయ్. "మనలాగే వాళ్ళంతా పిల్లల మర్రిని చూడ్డానికి వచ్చారు. ఇది మూడువేల మందికి పైగా నీడనిస్తుంది. ఈ చెట్టుకు ఎన్ని ఊడలు ఉన్నాయో చూశారా?" అన్నారు టీచరు.

"టీచర్, ఇప్పుడు మనం ఇక్కడ ఏమేమి చూస్తాం?" అని అడిగింది మౌనిక. "ఈ చెట్టు గొప్పదనం ఏమిటి?" అడిగాడు ప్రసాద్. "చెప్తాను. ఈ పిల్లలమర్రి వయస్సు సుమారు 700ల సంవత్సరాలు. ఇది మూడు ఎకరాల స్థలంలో వ్యాపించి ఉండేది. ఇప్పుడు కొంత భాగం శిథిలమైంది. ఈ చెట్టు పక్కనే పురావస్తు ప్రదర్శనశాల ఉంది. ఇక్కడ ఎన్నో ప్రాచీన శిల్పాలు ఉన్నాయి. ఈ చెట్టుకుముందు పిల్లల పార్కు ఉంది. అక్కడ మీరంతా ఆడుకోవచ్చు. ఆ పక్కనే శైవ, జైన, బౌద్ధ ఆలయాలు ఉన్నాయి. నగిషీలు చెక్కి ఉన్న పెద్ద నంది ఆకర్షణీయంగా ఉంటుంది. ఇక్కడ ఆ పక్కన ఒక వాగు ఉంది. ఆ వాగుపక్కన జింకల పార్కు ఉంది. పక్షుల సంరక్షణకేంద్రం కూడా ఉంది. అలాగే పూలు – పండ్ల నర్సరీ ఉంది," అని చెప్పారు సుశీలాటీచరు.



"ఇవన్నీ చూసే వెళ్దాం టీచర్!" అంది నందిని.



© SCERT not to be republished



3rd Telugu FL initial pages fina111 111 28-08-2012 13:33:04

మధ్యాహ్నం వరకు ఆనందంగా పిల్లలు అన్నీ చూశారు. ఊడలు పట్టుకుని ఊగారు. "ఇంత పెద్ద మర్రిచెట్టు నేనెక్కడా చూడలేదు," అన్నాడు నవీన్. "ఇలాంటి మర్రిచెట్లు మన దేశంలో ఇంకా కొన్ని ఉన్నాయి. అనంతపురం జిల్లా కదిరి పట్టణానికి సమీపంలో తిమ్మమ్మ మర్రిమాను, చెన్నై నగరంలోని అడయార్ ప్రాంతంలో మర్రిచెట్టు ఎంతో పెద్దవని పేరు పొందాయి," అని విజయలక్ష్మీ టీచరు చెప్పారు.

పిల్లలంతా అన్నీ చూసి పార్కులో ఆడుకున్నారు. ఊడలను పట్టి ఊగారు. వాటిని విరవడానికి ప్రయత్నం చేశారు. ఇది చూసిన షబానా టీచరు, వాళ్లను దగ్గరకు పిలిచి, "చెట్లు మనకు నీడనిస్తాయి. చెట్లనుంచి వచ్చే గాలి మనకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తుంది. అలాంటివి మనం పాడుచేయవచ్చా?" అని అన్నారు.

"సారీ టీచర్!" అన్నారు పిల్లలిద్దరూ. పిల్లలంతా చుట్టూ మూగారు. "అందరూ కలిసి చెప్పండి. మొక్కలను పెంచుదాం. వాటిని కాపాడుకుందాం. అవి మనల్ని కాపాడతాయి," అన్నారు టీచరు. పిల్లలందరూ, బిగ్గరగా చెప్పారు. మధ్యాహ్నం అయింది. అందరూ తినే ముందు చేతులు, కాళ్లు కడుక్కున్నారు. తెచ్చుకున్న పూరీలు, రొట్టెలు, పులిహోరా, ఇడ్లీలు, పెరుగన్నం, పండ్లు తిన్నారు. చెత్తనంతా బుట్టలో వేశారు. ఆ చెత్తనంతా దూరంగా ఉన్న గోతిలో వేశారు.

ఒక జట్టువారు కూర్చొని అంత్యాక్షరి ఆడడం ప్రారంభించారు. ముందు రహీం 'కడప' అని మొదలు పెట్టాడు. తర్వాత గణేశ్ 'పడగ' అన్నాడు. తర్వాత వంతు వచ్చిన ఉష 'గంప' అని చెప్పింది. ఇలా ఒకరి తరవాత ఒకరు పదం చెబుతూ అంత్యాక్షరి ఆడారు.

కొందరు పిల్లలు ఊడలు లెక్కపెడుతున్నారు. మరికొందరు ఊడలు పట్టుకుని ఊయల ఊగుతున్నారు. సమయం తెలీలేదు. అంతా ఉత్సాహంగా ఉన్నారు. ఇంతలో బస్సు హారన్ మోగింది. "ఇంత తొందరగా సాయంత్రం అయిపోయిందా?" అనుకున్నారు. పిల్లలంతా సంతోషంగా తిరుగు ప్రయాణమయ్యారు.



©SCERT not to be republished



3rd Telugu FL initial pages fina112 112 28-08-2012 13:33:04

## ఇవి చేయండి

### I వినండి - ఆలోచించి చెప్పండి



(అ) పాఠంలో పిల్లలు ఎక్కడికి వెళుతున్నారు ? ఇలా మీరు ఎప్పుడైనా, ఎక్కడికైనా వెళ్ళారా ? చెప్పండి.

(ఆ) ఏ ఊరైనా వెళ్ళాలంటే ఇంకా ఎలా వెళ్ళవచ్చో చెప్పండి.

(ఇ) పాఠంలో పిల్లలు పిల్లలమర్రికి వెళ్ళారు కదా ! మీరైతే ఎక్కడికి వెళతారు ?

(ఈ) పాఠంలో పిల్లలు పిల్లలమర్రికి వెళ్ళి ఏం చేశారో చెప్పండి.

### II ధారాళంగా చదవండి - అర్థంచేసుకొని చెప్పండి. రాయండి.



(అ) కింది వాక్యాలను ఎవరు ఎవరితో అన్నారో చెప్పండి.

1. త్వరగా బస్సు ఎక్కండి.
2. అలాంటివి మనం పాడుచేయవచ్చా ?
3. సరే ! ఇంకా సమయముంది. నేను వాళ్ళ ఇంటికి వెళ్ళి తీసుకువస్తాను.
4. ఈ చెట్టు గొప్పదనం ఏమిటి?
5. మొక్కలను పెంచుదాం !
6. సారీ టీచర్.



(ఆ) పాఠం ఆధారంగా కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.

1. ప్రసాద్ మొదట రాకపోవడానికి కారణం ఏమిటి ? ప్రసాద్ లాంటి పిల్లలు మీవెంట ఉంటే మీరెలా సహాయం చేస్తారు?
2. పిల్లలు చేసిన బస్సు ప్రయాణంలో మీకు నచ్చినదేమిటి ?
3. పిల్లలు ఏ ఏ ఆటలు ఆడారు? మీరైతే ఏ ఆట ఆడేవారు ?
4. పిల్లలు ఆహారపదార్థాలు తిన్నాక ఏమి చేశారు ?

(ఇ) పిల్లలు అంత్యాక్షరి ఆడిన పేరాను చదవండి. ఎలా ఆడారో చెప్పండి.

### III ఆలోచించి రాయండి



(అ) తినే ముందు చేతులు, కాళ్లు ఎందుకు కడుక్కోవాలి?

(ఆ) భోజనం చేసిన తరవాత పిల్లలు అక్కడ ఎలా శుభ్రం చేశారు?

© SCERT not to be republished



3rd Telugu FL initial pages fina113 113
28-08-2012 13:33:04

(ఇ) పిల్లలు పిల్లలమర్రికి ప్రయాణం ఎలా చేశారో రాయండి.

(ఈ) పిల్లలమర్రి విశేషాలు సొంతమాటల్లో రాయండి ?

(ఉ) పిల్లలమర్రి విశేషాలు తెలుసుకున్నారు కదా? మరి మీ గ్రామంలోని విశేషాలు రాయండి.

## IV పదజాలం



(అ) కింది పదాలకు అర్థాలు రాయండి. వాటితో సొంతవాక్యాలు రాయండి.

| | | |
|---|---|---|
| పలకరించు | ప్రయత్నం | సరదా |
| కబుర్లు | ఆశ్చర్యంగా | పేరుపొందు |

(ఆ) కింది వాక్యాలను చదవండి. గీత గీసిన పదాలను గమనించండి.

రాము **బండి** ఎక్కాడు. అలాంటి **బళ్ళు** వరసగా వెళుతున్నాయి.

పై ఏకవచన పదం **'బండి'**, బహువచనంలో **'బళ్ళు'**గా మారింది గమనించారా? కింది ఏకవచన పదాలకు బహువచనాలు రాయండి.

| | | |
|---|---|---|
| మడి ............ | కీలు ............ | రోలు ............ |
| పండు............ | గుండు ............ | గుడి ............ |
| కన్ను ............ | కాలు ............ | బడి ............ |

## V సృజనాత్మకత



(అ) చిత్రాన్ని చూడండి. పిల్లలు చేసిన చందమామ యాత్ర గురించి ఊహించి కథ రాయండి.





©SCERT not to be republished



3rd Telugu FL initial pages fina114 114 28-08-2012 13:33:04

## VI ప్రశంస / ప్రాజెక్టు పనులు



(అ) చెట్లను కాపాడాలని నినాదాలు తయారుచేయండి.

(ఆ) విహారయాత్రలో తీసుకోవలసిన జాగ్రత్తలు ఏమిటి? చేయగూడని పనులు ఏమిటి? పట్టిక తయారుచేయండి.

## VII భాషను గురించి తెలుసుకుందాం



(అ) పాఠం చదవండి. క్రియాపదాలు గుర్తించి రాయండి.

ఉదా : లెక్కపెట్టారు. తీసుకొనివచ్చారు

........................ ........................

........................ ........................

........................ ........................

........................ ........................

(ఆ) కింది ఖాళీలను సరైన క్రియాపదాలతో నింపండి.



1. జ్యోతి పాట ....................................
2. హరీశ్ ఆటలు ..................................
3. అమ్మ బజారుకు ..................................
4. తాత కథలు .......................................
5. నేను రేపు ఊరికి ................................





### నేనివి చేయగలనా?

| | | |
|---|---|---|
| 1. | వ్యాసం సారాంశాన్ని సొంతమాటల్లో చెప్పగలను. | ఔను/కాదు |
| 2. | పాఠాన్ని ధారాళంగా చదవగలను. ఒక ప్రదేశాన్ని గురించి రాయగలను. | ఔను/కాదు |
| 3. | పిల్లలమర్రిని గురించి సొంతమాటల్లో రాయగలను. | ఔను/కాదు) |
| 4. | చిత్రం ఆధారంగా ఊహించి కథ రాయగలను? | ఔను/కాదు |

**వాసనలేని పూలు, బుద్ధిమంతులు లేని నగరం రెండూ దండగే – భర్తృహరి**



© SCERT not to be republished

3rd Telugu FL initial pages fina115 115 28-08-2012 13:33:04

యూనిట్ 4

# తిథులు

చదువు - ఆనందించు

**తాతయ్య** : శశాంకా, రమ్యా ఎక్కడ ఉన్నార్రా? రండి ఇటు.

**శశాంక్** : వస్తున్నాం తాతయ్యా! బయట వెన్నెల ఎంత బాగుందో!

**తాతయ్య** : అందుకే రమ్మన్నానురా!

**శశాంక్** : తాతయ్యా! వెన్నెల ఎప్పుడూ ఇలాగే ఉంటే ఎంత బాగుంటుందో!

**తాతయ్య** : వెన్నెల ప్రతి రోజూ ఇలా ఉండదురా! పూర్ణిమ వరకు ఉంటుంది.

**రమ్య** : తరవాత ఏమైపోతుంది తాతయ్యా?

**తాతయ్య** : పూర్ణిమ తరవాత వెన్నెల తగ్గుతూ ఉంటుంది. అమావాస్యకు పూర్తిగా చీకటి అవుతుంది. పూర్ణిమ, అమావాస్య రెండూ 15 రోజులకొకసారి వస్తాయి. అంటే నెలలో మొదటి 15 రోజుల తరవాత పూర్ణిమ వస్తే ఆ తరవాత 15 రోజులకు అమావాస్య వస్తుంది.

**రమ్య** : అంటే నెలకు 30 రోజులు గదా తాతయ్యా!


**తాతయ్య** : పాడ్యమినుంచి పూర్ణిమకు 15 రోజులు. పూర్ణిమ మరుసటిరోజున వచ్చే పాడ్యమినుంచి అమావాస్య వరకు 15 రోజులు.

**శశాంక్** : "పాడ్యమి" అంటే ఏమిటి తాతయ్యా?

**తాతయ్య** : ఓహో! పాడ్యమి అంటే కూడా నీకు తెలియదు! ప్రతి నెలలోను ఇంగ్లీషులో 1వ తేదీ, 2వ తేదీ, 3వ తేదీ మొదలయినవి 30లేదా 31వ తేదీ వరకు వస్తాయని మీకు తెలుసుకదా! కాని, తెలుగులో వీటిని తేదీలు అనరు; తిథులు అంటారు. పాడ్యమి, విదియ, తదియ అంటూ పూర్ణిమ లేదా అమావాస్య తిథి వరకు వచ్చే 15 తిథులను ఒకపక్షం అంటారు. ఒకటి శుక్ల పక్షం మరొకటి కృష్ణపక్షం. తెలుగులో ఒక్కోరోజును ఒక్కోతిథిగా పిలుస్తారుకూడా. పాడ్యమి, విదియ, తదియ, చవితి, పంచమి, షష్ఠి, సప్తమి, అష్టమి, నవమి, దశమి, ఏకాదశి, ద్వాదశి, త్రయోదశి, చతుర్దశి, పూర్ణిమ లేదా అమావాస్య.

**రమ్య** : తాతయ్యా! 15వ రోజును పూర్ణిమ లేదా అమావాస్య అని అంటారా?

**తాతయ్య** : ఔను. పాడ్యమినుంచి పూర్ణిమ వరకు ఉన్న 15 రోజుల్ని 'శుక్లపక్షం' అంటారు. అట్లాగే పున్నమి వెళ్ళిన పాడ్యమినుంచి అమావాస్య వరకు ఉండే 15 రోజుల్ని 'కృష్ణపక్షం' అంటారు.



© SCERT not to be republished



3rd Telugu FL initial pages fina116 116 28-08-2012 13:33:04